ప్రజాశక్తి
శుక్రవారం 5 మే 2023
5
శ్రీకాకుళం



కలెక్టర్‌కు బంగారు పతకం

ప్రజాశక్తి-శ్రీకాకుళం అర్బన్

ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల ఎనిమిదో తేదీన రాజ్‌భవన్‌లో నిర్వహించే కార్యక్రమంలో గవర్నర్ చేతుల మీదుగా రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు, కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ బంగారు పతకాన్ని అందుకోనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యాన సేవా కార్యక్రమాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలకు సంబంధించి గవర్నర్ చేతుల మీదుగా ఏటా అవార్డులు ప్రదానం చేస్తారు. రక్త సేకరణ, మొక్కలు నాటే కార్యక్రమం, వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ తదితర వాటికి సంబంధించి జిల్లా రెడ్‌క్రాస్‌కు ఈ అవార్డు దక్కింది.



బిల్లులో మహాప్రభో..!

- ఏడాదికి పైగా బిల్లులు చెల్లించని ప్రభుత్వం
- వంశధారకు రూ.35.66 కోట్లు
- హైలెవల్ కెనాల్ రూ.3.83 కోట్లు పెండింగ్
- ప్రాజెక్టు పనులపై ప్రభావం చూపుతున్న నిధుల సమస్య

వంశధార స్టేజ్-2, ఫేజ్-2 పనులను జూన్ నాటికి పూర్తి చేయాలని ఒకవైపు చెప్తోంది. మరోవైపు హైలెవల్ కెనాల్‌ను ఆగస్టులో ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గత నెల 19వ తేదీన మూలపేట పోర్టు శంకుస్థాపన పనుల సందర్భంగా ప్రకటించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గత నెల 19వ తేదీన జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో ఆగస్టులో హైలెవల్ కెనాల్‌ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. పనులు వేగవంతం చేయాలని చెప్తున్న ప్రభుత్వం, ఆ మేరకు నిధులు విడుదల చేయడం లేదు. వంశధార, హైలెవల్ కెనాల్ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లకు ఏడాదికి పైగా బిల్లులు చెల్లించడం లేదని తెలుస్తోంది. బడ్జెట్‌లో నిధులు కేటాయించినా ప్రభుత్వం సకాలంలో డబ్బులు ఇవ్వకపోవడంతో, ఆ ప్రభావం సాగునీటి ప్రాజెక్టు పనులపై పడుతోంది. దీంతో జులై నాటికి ప్రాజెక్టులు పూర్తి చేసి ఖరీఫ్ నీళ్లిస్తామన్న ప్రభుత్వ మాటలపై రైతుల్లో ఆశలు సన్నగిల్లుతున్నాయి.



ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మరోమారు ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.2,671.52 కోట్లకు పెంచారు. రెండున్నరేళ్ల కాలంలో నిర్మాణ పనుల్లో పెద్దగా పురోగతి కనిపించడం లేదు. వీటిలో 87 ప్యాకేజీ పనులు 83 శాతం పూర్తయ్యాయి. అంచనా వ్యయం రూ.173.41 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.124.87 కోట్లు ఖర్చు చేశారు. లైనింగ్ పనులకు సంబంధించి ఇప్పటివరకు 7.63 కిలోమీటర్లు పూర్తి కాగా, మరో 3.83 కి.మీ మేర లైనింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి. అండర్ పాసేజ్‌లు, వంతెనలు తదితర నిర్మాణాలు 25 వరకు నిర్మించాల్సి ఉండగా, ఇప్పటివరకు 24 నిర్మించారు. ఒప్పంద కాలపరిమితిని ఈ ఏడాది జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. 88 ప్యాకేజీ పనులు 92 శాతం పూర్తయ్యాయి. అంచనా వ్యయం రూ.195.15 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.177.85 కోట్లు ఖర్చు చేశారు. లైనింగ్ పనులకు సంబంధించి ఇప్పటివరకు 16.6 కి.మీ పూర్తి కాగా, మరో 1.19 కి.మీ మేర లైనింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి. అండర్ పాసేజ్‌లు, వంతెనలు తదితర నిర్మాణాలు 37 వరకు నిర్మించాల్సి ఉండగా, ఇప్పటివరకు 36 నిర్మించారు. ప్యాకేజీ పనులు అక్టోబర్ 28, 2017 నాటికి పూర్తి కావాల్సి ఉంది. పలు కారణాలతో పనులు సకాలంలో కాకపోవడంతో, ఆరు నెలలకోసారి పొడిగించారు. పనులు పూర్తి చేసేందుకు చివరిసారిగా ఈ ఏడాది జూన్ 30వ తేదీ నాటికి పూర్తి చేసేలా ఒప్పందం కాలపరిమితిని పొడిగించారు.



రిజర్వాయర్ పనులు 93 శాతం పూర్తి

హిరమండలం రిజర్వాయరు పనుల అంచనా వ్యయం రూ.419.23 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.376.31 కోట్లను వెచ్చించారు. ఇప్పటివరకు 93 శాతం మాత్రమే పూర్తయ్యాయి. రెండున్నరేళ్లలో పనుల్లో పెద్దగా పురోగతి కనిపించడం లేదు. పనులు సకాలంలో పూర్తి కాకపోవడంతో అప్పట్నుంచి ఆరు మాసాలు చొప్పున పొడిగిస్తూ వచ్చారు. చివరిసారిగా జూన్ 30వ తేదీ వరకు మరోసారి పొడిగించారు.

హైలెవల్ కెనాల్ 75 శాతం పూర్తి

ఎల్.ఎన్ పేట, సరుబుజ్జిలి, బూర్జ మండలాల్లో ఉన్న ఐదు వేల ఎకరాలకు సాగునీరందించేందుకు 2017లో వంశధార, నాగావళి నదుల అనుసంధానం చేస్తూ హైలెవల్ కెనాల్ పనులు ప్రారంభించారు. ప్రాజెక్టు పనులను నెల్లూరుకు చెందిన పి.వి రమణయ్య అండ్ కంపెనీకి రూ.57.99 కోట్లకు పనులను అప్పగించింది. అనుసంధాన పనులు 2020 నాటికే పూర్తి కావాల్సి ఉంది. పలుమార్లు ఒప్పంద కాలపరిమితిని పొడిగించిన ప్రభుత్వం చివరిసారిగా ఈ ఏడాది జూన్ 30వ తేదీ లోగా పూర్తి చేసేలా కాలపరిమితిని పొడిగించింది. హైలెవల్ వ్యయం రూ.145.34 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.102.30 కోట్లను ఖర్చు చేశారు.

సుమారు రూ.40 కోట్లు పెండింగ్

పనులు వేగవంతం చేయాలని చెప్తున్న ప్రభుత్వం, ఆ మేరకు నిధులు విడుదల చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వంశధార ప్రాజెక్టు స్టేజ్-2 ఫేజ్-2 పనులకు సంబంధించి రూ.35.66 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో 87 ప్యాకేజీ కాంట్రాక్టర్‌కు రూ.11.37 కోట్లు, 88 ప్యాకేజీకి రూ.12.11 కోట్లు చెల్లించాల్సి ఉంది. మొత్తం రూ.32.14 కోట్లు పెండింగ్ బిల్లులు ఉన్నాయి. హైలెవల్ కెనాల్‌కు సంబంధించి రూ.3.52 కోట్లు చెల్లించాల్సి ఉంది. వీటితోపాటు 88 ప్యాకేజీకి రూ.2.89 కోట్లు, హైలెవల్ కెనాల్‌కు సంబంధించి రూ.94 లక్షల మేర సంబంధిత కాంట్రాక్టర్లు పనులు చేశారు. బిల్లును అప్‌లోడ్ చేయాల్సి ఉంది. మొత్తం మీద రూ.39.49 కోట్లు మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. గతేడాది ఫిబ్రవరిలో చెల్లింపులు చేసిన ప్రభుత్వం, ఇప్పటివరకు వారికి బిల్లులు చెల్లించలేదని తెలుస్తోంది. బిల్లులు రాకపోవడంతో పెట్టుబడులు పెట్టలేక కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు ఆపకుండా ఏదో ఉన్నంత వరకు కానిస్తున్నారు. బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం ప్రాజెక్టు పనులపై ప్రభావం చూపుతోంది. అంతిమంగా రైతులకు నష్టం వాటిల్లనుంది.



సమావేశంలో పాల్గొన్న అధికారులు, యూనియన్ నాయకులు

యుబి యాజమాన్యం ధిక్కారం

- అధికారులతో చర్చలు బహిష్కరణ
- కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు


ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

యునైటెడ్ బ్రేవరీస్ ఫ్యాక్టరీ యాజమాన్యం ధిక్కార స్వరం వినిపించింది. రణస్థలం మండలం బంటుపల్లిలోని ఫ్యాక్టరీ ఆవరణలో యాజమాన్యం, కార్మికులతో అధికారులు గురువారం నిర్వహించిన సమావేశాన్ని బహిష్కరించారు. ప్రభుత్వం రెన్యువల్ చేయలేదనే సాకుతో యాజమాన్యం గత నెల రెండో తేదీన పనులు ఇవ్వకుండా ఆపేసింది. దీంతో కార్మికులు గత నెల 27వ తేదీ నుంచి కుటుంబాలతో ఫ్యాక్టరీ ముట్టడి సాగిస్తున్నారు. కార్మికుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ కార్మికుల సమస్య పరిష్కారమయ్యేలా సూచించిన ఆదేశాలను యాజమాన్యం బేఖాతరు చేసింది. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రామారావు సమక్షంలో నిర్వహించిన సమావేశంలో యాజమాన్యం తరుపున జనరల్ మేనేజర్ రామకృష్ణ, హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ జి.కృష్ణంరాజు సమావేశం ప్రారంభమైన వెంటనే బహిష్కరించి బయటకు వెళ్లిపోయారు. దీనిపై యూనియన్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

యునైటెడ్ బ్రేవరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు పి.తేజేశ్వరరావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఐ.నారాయణ, జె.గంగరాజు మాట్లాడుతూ విశాఖపట్నం జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (జెసిఎల్) 2021, సెప్టెంబర్ 14న ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రతి కాంట్రాక్టు కార్మికునికి నెలలో 26 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 50 శాతం వేతనం చెల్లించాల్సి ఉంటుందన్నారు.

జెసిఎల్ ఆదేశాలను యాజమాన్యం అమలు చేయాల్సిందేనని చెప్పారు. కార్మికులు ఎంతమంది అవసరమో అంతమందిని విధుల్లోకి తీసుకుని, మిగిలిన వారికి నష్టపరిహారం చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు సమ్మె చేయడం లేదని, పనుల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. జెసిఎల్ ఉత్తర్వులను అమలు చేసే వరకు ప్రస్తుతం తాము చేపట్టిన నిరసన కొనసాగుతుందన్నారు. సమావేశంలో తహశీల్దార్ సనపల కిరణ్‌కుమార్, సిఐ ఎస్.ఆదాం, ఎస్ఐ రాజేష్, యూనియన్ ప్రతినిధులు పి.సత్యనారాయణ, జి.మహాలక్ష్మునాయుడు, ఎ.భద్రయ్య, జె.జయరాం, వై.చిన్న తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి యోగా ఉచిత శిక్షణా శిబిరం



శ్రీకాకుళం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆయుష్ శాఖ, హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ శ్రీకాకుళం ఆధ్వర్యాన యోగా ఉచిత శిబిరాన్ని ఈనెల ఐదు నుంచి జూన్ ఐదో తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయుష్ జిల్లా వైద్యాధికారి పి.జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఇందిరానగర్ సాయి మందిరం వద్ద ప్రతిరోజూ సాయంత్రం 4.30 నుంచి ఆరు గంటల వరకు సూక్ష్మవ్యాయామాలు సూర్య నమస్కారములు, యోగాసనాలు, ప్రాణాయామం తదితర వాటిని చేయించనున్నట్లు తెలిపారు. ఎనిమిదేళ్లు పైబడిన బాల బాలికల నుంచి 70 ఏళ్ల వృద్ధుల వరకు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు 9676349697 ఫోన్ నంబరును సంప్రదించాలని సూచించారు.



కూలిన వంతెనను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

యుద్ధప్రాతిపదికన తాత్కాలిక మార్గం


- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్
- కూలిన వంతెన పరిశీలన

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

బాహుదా నదిపై పురాతన వంతెన కూలడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తాత్కాలిక మార్గం ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. గ్రానైట్ లోడుతో లారీ వెళ్లిన ఘటనలో కూలిపోయిన వంతెనను జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌తో కలిసి గురువారం పరిశీలించారు. వంతెన ఎలా కూలిందో, ప్రస్తుతం తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇచ్ఛాపురం పట్టణానికి వెళ్లేందుకు అతి దగ్గరైన ఈ వంతెన కూలిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా వేరే మార్గం మీదుగా యుద్ధప్రాతిపదికన తాత్కాలిక రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. స్వేచ్ఛావతి అమ్మవారి ఉత్సవాలకు ఎటువంటి అంతరాయం లేకుండా చూస్తామని తెలిపారు. త్వరితగతిన కొత్త వంతెనను నిర్మించడానికి అనుమతులు, నిధులను మంజూరు చేస్తామని చెప్పారు. జిల్లావ్యాప్తంగా ఇటువంటి పురాతన, శిథిలావస్థలో ఉన్న వంతెనలు పరిశీలించి తగిన చర్యలు చేపడతామన్నారు. అనంతరం స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయాన్ని కలెక్టర్ జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, సాయిరాజ్ దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ కలెక్టర్‌ను సత్కరించింది. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ శ్యాం ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపిపి బోర పుష్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ పి.రాజ్యలక్ష్మి, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, కె.మోహనరావు, చాట్ల తులసీదాస్ రెడ్డి, తహశీల్దార్ గురుప్రసాద్, ఆర్‌అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

అక్రమ రవాణాను అరికట్టాలి

ఎస్‌పి జి.ఆర్ రాధిక



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జాతీయ రహదారులు, మారుమూల ప్రాంతాల్లో గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టిసారించాలని ఎస్‌పి జి.ఆర్ రాధిక ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో విభాగం అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్ఇబి, పోలీసు శాఖ సమన్వయంతో పనిచేసి సరిహద్దు ప్రాంతాల నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యం రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని విస్తృతంగా తనిఖీలు చేయాలన్నారు. ముందస్తు సమాచారం సేకరించి నాటుసారా తయారీ, మద్యం రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎటువంటి తప్పుల్లేకుండా ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాటుసారా వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి గ్రామీణ ప్రాంతాల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని చెప్పారు.

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో విభాగం బాధ్యతగా పనిచేసి పెండింగ్‌లో ఉన్న కేసులను ఛేదించాలన్నారు. పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలను త్వరితగతిన డిస్పోజల్ చేయాలన్నారు. దర్యాప్తు అధికారులు కేసుల దర్యాప్తులో జాగ్రత్తలు పాటిస్తూ నిందితులకు శిక్ష పడే విధంగా దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో విభాగం పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఎస్ఇబి అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. సమావేశంలో ఎస్ఇబి జాయింట్ డైరెక్టర్ ఎం.నాగమణికంఠ, సూపరింటెండెంట్ కె.పి గోపాల్, సంబంధిత విభాగ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు ప్రారంభం

ప్రజాశక్తి - శ్రీకాకుళం



రబీ సీజన్‌లో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను ప్రారంభించినట్లు జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 రబీ సీజన్‌లో సాగు చేసిన మొక్కజొన్నను రైతు భరోసా కేంద్రాల్లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యాన కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. క్వింటా మొక్కజొన్న రూ.1962గా మద్దతు ధర నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మొక్కజొన్న సాగు చేసి ఈ-క్రాప్, ఇకెవైసి చేయించుకున్న రైతులు ఈనెల 12వ తేదీ లోగా తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో పేర్లను నమోదు చేయించుకోవాలని తెలిపారు. నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పంటను శుభ్రపరచి, జల్లెడ పట్టి సిద్ధం చేసుకోవాలని రైతులకు సూచించారు.

అంధకార ఆగ్రహం

విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించిన నరసాపుర అగ్రహారం



సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి- పొందూరు

మూడు రోజులుగా గ్రామంలో కరెంటు లేక అంధకారం నెలకొందని, విద్యుత్‌శాఖ సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండలంలోని నరసాపుర అగ్రహారం గ్రామస్తులు రాపాక కూడలిలోని విద్యుత్ సబ్ స్టేషన్‌ను గురువారం ముట్టడించారు. గ్రామంలో కొన్నేళ్ల తర్వాత గ్రామ దేవత పండగ చేస్తుండడంతో విద్యుత్ అలంకరణల కారణంగా లోడ్ పెరిగి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీనిపై ఎఇ, లైన్‌మెన్‌కు సమాచారం ఇచ్చి పండగల వేళ విద్యుత్‌ను పునరుద్ధరించాలని కోరినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో జనరేటర్లు, కొవ్వొత్తుల వెలుగులో పండగను చేసుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు వంటలకు, స్నానాలకు కలుషితమైన చెరువు నీటిని వినియోగించాల్సి వస్తోందని ఎఇ దుర్గాప్రసాద్‌పై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది తీరుతో బంధువుల వద్ద అవమానాన్ని ఎదుర్కొన్నామని ధ్వజమెత్తారు. సబ్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో యువకులు భోజనాలు చేసి నిరసన తెలిపారు.

లైన్‌మెన్‌ను సస్పెండ్ చేయాలి

గ్రామంలో పాతబడిన డిబి, ట్రాన్స్‌ఫార్మర్లను మార్చడంతో పాటు వ్యవసాయ బోర్లకు విద్యుత్ స్తంభాలు వేస్తామంటూ సుమారు రూ.8 లక్షల వరకు లైన్‌మెన్ లక్ష్మణరావు వసూలు చేశారని గ్రామస్తులు ఆరోపించారు. డబ్బులు తీసుకుని పనిచేయలేదని, ఆయన్ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ ఎడిఇ యు.వి.రమణమూర్తి కలుగజేసుకుని గ్రామంలో విద్యుత్‌ను పునరుద్ధరిస్తామని, నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని హామీనివ్వడంతో గ్రామస్తులు ఆందోళనను విరమించారు.

సమయపాలనతో గరిష్ట కూలి

డ్వామా పీడీ జి.వి చిట్టిరాజు



మాట్లాడుతున్న డ్వామా పీడీ చిట్టిరాజు

ప్రజాశక్తి - బూర్జ

పని ప్రదేశాల్లో సమయపాలన పాటించడం ద్వారా గరిష్ట కూలి పొందవచ్చని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.వి చిట్టిరాజు ఉపాధి హామీ కూలీలకు సూచించారు. మండలంలోని పి.ఎల్ దేవిపేట పంచాయతీ పరిధిలో చేపడుతున్న చెరువు అభివృద్ధి పనులతో పాటు ఉద్యాన పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గంటల పాటు పనిచేయడం ద్వారా రూ.270 కూలిని పొందవచ్చని చెప్పారు. ఇటీవల ప్రభుత్వం కూలీలకు రోజుకు రూ.15 పెంచిందని తెలిపారు. సిబ్బంది నిర్దేశించిన కొలతల మేరకు పనులు చేయించాలన్నారు. గరిష్ట కూలి పొందేందుకు గానూ ఎంతమేర పనిచేయాలన్న అంశంపై సిబ్బంది కూలీలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. చేపట్టిన పనులు గ్రామానికి, ప్రజలకు ఉపయుక్తంగా ఉండేలా కూలీలు, సిబ్బంది సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పనుల్లో నాణ్యతకు, పారదర్శకతకు పెద్దపీట వేయాలని సిబ్బందికి సూచించారు. సగటు కూలి పెంపుదల, ప్రతి కూలీకి వంద రోజుల ఉపాధి పనిదినాల కల్పనపై సిబ్బంది ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. లక్ష్యాలను చేరుకోలేని సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రవీంద్రబాబు, ఎపిఒ రాజ్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్యుని హుండీ ఆదాయం రూ.41.96 లక్షలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి సూర్యనారాయణ స్వామి హుండీల ఆదాయం రూ.41,96,929 సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వి.హరి సూర్యప్రకాష్ తెలిపారు. ఆలయంలోని అనివెట్టి మండపంలో హుండీలను గురువారం లెక్కించారు. ఈ ఏడాది మార్చి 29 నుంచి ఈనెల నాలుగో తేదీ వరకు 37 రోజుల ఆదాయాన్ని లెక్కించారు. నోట్ల రూపేణా రూ.40,20,780 కాగా చిల్లర నాణేలు రూ.1,76,149 కలుపుకొని మొత్తం రూ.41,96,929 ఆదాయం సమకూరింది. 23.900 గ్రాముల బంగారం, 2.200 కిలోల వెండి సమకూరింది. విదేశీ మారక ద్రవ్యం నోట్ల రూపంలో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 11 డాలర్లు, బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండ్ 20 బ్రిటిష్ పౌండ్స్ వచ్చాయి. విజయనగరం జిల్లా రామతీర్థాలు ఇఒ కిషోర్ కుమార్, ఆలయ అనువంశిక ధర్మకర్త ఇప్పిలి జోగి సన్యాసిరావు, ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ లెక్కింపును పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు ఎల్.గోవిందరావు, ద్వారపు అనురాధ, దేవాదాయశాఖ సీనియర్ సహాయకులు జి.వి.బి.ఎస్ రవికుమార్, ఆలయ సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ బి.ఎస్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



ఆదాయాన్ని లెక్కిస్తున్న సేవకులు, సిబ్బంది

మైక్రో ఎటిఎంల ద్వారా పాస్‌బుక్ ప్రింటింగ్



మైక్రో ఎటిఎంను ప్రారంభిస్తున్న నోడల్ అధికారి రాఘవేంద్ర

నౌపడ : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఖాతాదారులకు మైక్రో ఎటిఎంల ద్వారా పాస్‌బుక్ ప్రింటింగ్ సేవలను అందిస్తున్నట్లు ఎపిజివిబి జిల్లా నోడల్ అధికారి రాఘవేంద్ర తెలిపారు. జిల్లాలో తొలిసారిగా మైక్రో ఎటిఎంల ద్వారా పాస్‌బుక్ ప్రింటింగ్ సేవలను సంతబొమ్మాళి మండలంలోని దండుగోపాలపురంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్ సర్వీస్ ప్రొవైడర్ కేంద్రాల్లో ఖాతాదారులు ఉచితంగా ఈ సేవలను పొందవచ్చని తెలిపారు. బ్యాంకులకు వెళ్లకుండా ఆయాచోట్ల పాస్‌బుక్‌లు అప్‌డేట్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ హిమశేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ ననందకుమార్, కనకరాజు, బ్యాంకుమిత్ర జె.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

రేపు జాబ్‌మేళా

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని ప్రభుత్వ ఐటిఐ ఆవరణలో ఈనెల ఆరో తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాబ్‌మేళాలో హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ శ్రీకాకుళం, హనీ గ్రూప్ సంస్థల ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్‌లో సేల్స్ మేనేజర్, హనీ గ్రూపులో రిలేషన్‌షిప్ మేనేజర్ ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ మేనేజర్ ఉద్యోగానికి ఎస్‌ఎస్‌సి మొదలు పిజి వరకు చదువుకునే వారు అర్హులని తెలిపారు. హనీ గ్రూపు కోసం డిగ్రీ, డిప్లమో విద్యార్హతలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలకు రూ.15 వేల నుంచి రూ.40 వేల వరకు జీతం ఉంటుందని, అర్హత గల అభ్యర్థులు నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

ముంపు సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి- టెక్కలి

సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు నిర్మాణం నేపథ్యంలో రోడ్డు నిర్మాణానికి ఆరాటపడే అధికారులు ఆ ప్రాంత ప్రజలు, రైతుల శాశ్వత డిమాండ్ అయిన ముంపు సమస్య పరిష్కారానికి ఎందుకు చొరవ చూపడం లేదని సిపిఎం నాయకులు నంబూరు షణ్ముఖరావు, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పోలాకి ప్రసాదరావులు అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. దశాబ్ద కాలం నుంచి మండలంలోని మోదుగువలస, బస్సువాడ, తంగాం, తేలినీలాపురం, దండుగోపాలపురం తదితర గ్రామాలు ఏటా సంభవిస్తున్న వరదలకు ముంపుకు గురవుతున్నాయని అన్నారు. దీంతో రైతులు, ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కల్వర్టులు, ఛానెల్ నిర్మాణం ద్వారా ముంపు సమస్యను పరిష్కరిస్తామని అధికారులు చెబుతున్నా... అది వాస్తవ రూపం దాల్చలేదని అన్నారు. తారు రోడ్డు నిర్మిస్తే... మరింతగా ముంపు ఏర్పడే అవకాశం ఉంటున్నారు. పోర్టుకు రోడ్డు నిర్మాణం కొనసాగించుకోవాలంటే మరో మార్గాన్ని అన్వేషించకుండా రైతుల పొట్టకొట్టే వ్యవసాయ పంట పొలాల నుంచి ఎందుకని ప్రశ్నించారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి

పనిచేయకున్నా 'ఉపాధి' కూలి!

పనికి హాజరు కాని వారికి మస్టర్లు

నౌపడ: ఉపాధి హామీ చట్టంతో పేదలకు ఉపాధి కలిగించి వారికి ఆర్థికంగా ఆదుకునే ముఖ్య ఉద్దేశంతో 2017లో వామపక్షాల ముందు చూపుతో అప్పటి యుపిఎ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీనిని క్షేత్రస్థాయిలో అమలు చేసే సిబ్బంది తీరుతో నిధులు పక్కదారి పడుతున్నాయి. కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేస్తూ సొంత, కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి నిధులు జమ చేసుకుంటున్నారు. కనీసం ఒక రోజు పనికి హాజరు కాని వారికి కూలి జమ చేస్తున్నారు. ఇటీవల నౌపడలో కొన్ని అక్రమాలు వెలుగులోకి రాగా, మరో ఫీల్డ్ అసిస్టెంట్పై అవినీతి ఆరోపణలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. నౌపడ ఫీల్డ్ అసిస్టెంట్గా చేస్తున్న రామారావు జీతంతో పాటు ఉపాధి కూలీ కూడా తన ఎకౌంట్లో ఏటా జమవుతున్నాయని కూలీలు వాపోతున్నారు. అంతటితో ఆగకుండా 18 ఏళ్ళు నిండని చదువుతున్న తన కుమారుడు బొమ్మాళి సంతోష్ (సతీష్) పేరున ఏటా ఉపాధి పని చేస్తున్నట్లు వేలాది రూపాయలు అకౌంట్కు జమయ్యాయని ఆరోపించారు. అలాగే గ్రామ నాయకులు, పెద్దలు ఉపాధి పనికి రాకుండానే వారి పేర్లు మస్టర్లలో వేసి వేలకు వేలు అవినీతికి పాల్పడుతున్నారని


నౌపడలోని చెరువులో పనులు చేస్తున్న కూలీలు

విమర్శించారు. ఫీల్డ్ అసిస్టెంట్ వీరందరితో కలిసి ఒక అవగాహనకు వచ్చి వాటాలను పంచుకుంటున్నారని కూలీలు వాపోతున్నారు. భవిష్యత్లో తప్పు బయటపడినా వీరు కాపాడుతారని ముందస్తు ఒప్పందం చేసుకున్నట్లు పలువురు కూలీలు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని పలువురు కూలీలు కోరుతున్నారు.

విచారణ చేపడతాం

ఉపాధి పనుల్లో పనికి రాని వారి పేర్లను గుర్తించి వారి అకౌంట్లకు ఎంత జమ అయిందో పరిశీలిస్తాం. అది వాస్తవమని తేలితే సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకుంటాం. **- డ్వామా ఎపిడి మురళీకృష్ణ**

జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా లోపం

ప్రజాశక్తి- ఆమదాలవలస

పురపాలక సంఘం పరిధిలోని నిరుపేదలకు జగనన్న కాలనీ ఇళ్ల పట్టాలను మండల పరిధిలోని గాజులకొల్లివలస లేఅవుట్లో మంజూరు చేశారు. మొదట విడతగా 1609, రెండో విడతలో 127 ఇళ్లను మంజూరు చేశారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి లబ్ధిదారునికి రూ.1.80 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రభుత్వం మంజూరు చేసిన సొమ్ము సరిపోక, ఇసుక అందుబాటులో లేదని, సెంటు స్థలంలో నిర్మాణాలు చేపట్టేందుకు లబ్ధిదారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. ప్రభుత్వం స్పందించి బ్యాంకుల ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.35 వేలు రుణం ఇప్పించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అయినా నిర్మాణాలు చేపట్టేందుకు లబ్ధిదారులెవరూ సాహసించి ముందుకు రాలేదు. అయితే కాంట్రాక్టు పద్ధతిలో ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు అధికారిక లెక్కల ప్రకారం 450 ఇళ్ల నిర్మాణాలను చేపట్టినట్లు చెబుతున్నారు. అయితే వాస్తవంగా పూర్తిస్థాయిలో 28 ఇళ్లు, మరో 12 ఇళ్ల శ్లాబులు పూర్తయ్యాయి. ఆర్ఎల్ 62, బిఎల్ 166, వంద పునాదులతో మరో 50 ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. కాంట్రాక్టుగా ఇళ్లను నిర్మించేందుకు గృహ


వర్షానికి కూలిన ఇటుకలు

నిర్మాణశాఖలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి బినామీ పేరుతో పనులు చేపడుతున్నారు. అయితే నాలుగు రోజుల క్రితం కురిసిన వర్షానికి రెంటల్ లెవెల్ వరకు నిర్మాణాలు చేపట్టిన 20 ఇళ్ల గోడలు, పలకలు కూలిపోయాయి. దీంతో లబ్ధిదారులు నిర్మాణాల్లో మొదట్లోనే నాణ్యత లేకపోతే ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత ఎలా ఉంటుందో అని ఆందోళన చెందుతున్నారు. ఇదే విషయమై సదరు కాంట్రాక్టర్ను లబ్ధిదారులు ప్రశ్నిస్తే ఏమీ కాదని బదులిచ్చినట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అనధికార కాంట్రాక్టర్పై చర్యలు తీసుకుని ఇళ్ల నిర్మాణాల్లో రాజీలేకుండా నిర్మాణాలు చేపట్టాలని పలువురు లబ్ధిదారులు కోరుతున్నారు.

ఉపాధి లేక యువత పక్కదారి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో వింతపోకడలతో సిఎం జగన్ సాగిస్తున్న పాలన వల్ల అభివృద్ధి అడుగంటి పోయిందని, మాదకద్రవ్యాల వినియోగంలో దేశంలోనే రెండు స్థానంలో రాష్ట్రం ఉండడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యేలు గుండ లక్ష్మీదేవి, బగ్గు రమణమూర్తి అన్నారు. నగరంలోని టిడిపి కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు మూసి వేస్తున్నారని అన్నారు. కొందరు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లి అక్కడ పెట్టుబడులు పెడుతున్నారన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో ఒక్క పరిశ్రమ రాకపోవడంతో నిరుద్యోగం పెరిగి యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తోందన్నారు. చెడు వ్యసనాలకు అడ్డుకట్ట వేయాలంటే ఉద్యోగ కల్పనే సరైన మార్గమని అన్నారు. సమావేశంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింతు సుధాకర్, ఐటిడిపి అధ్యక్షులు ప్రధాన విజయరామ్, నగర అధ్యక్షులు మాదారాపు వెంకటేష్, కొమనాపల్లి వెంకటరమణ, పట్నాల పార్వతీశం పాల్గొన్నారు.

లోక్అదాలత్పై అవగాహన అవసరం

ప్రజాశక్తి- సోంపేట

సాధారణ, సివిల్ కేసులను లోక్అదాలత్ల ద్వారా పరిష్కరించుకునేలా కక్షిదారులకు అవగాహన కల్పించాలని జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీభారాణి అన్నారు. స్థానిక సోంపేట కోర్టుల సముదాయం వద్ద సోంపేట, కంచిలి, మందస, బారువ సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బందికి గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ, సివిల్ కేసులు వీలైనంతవరకు లోక్అదాలత్ ద్వారా పరిష్కరించేలా చూడాలన్నారు. ఈ నెల 13వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. స్థానిక న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్జి శ్రీభారాణి

ప్రజలకు అందుబాటులో ఉంటా

శాసనసభ స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- బూర్జ

ఈ ప్రభుత్వంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, కన్వీనర్లు ప్రజలకు అందుబాటులో ఉండడమే లక్ష్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని గుత్తావల్లిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, వైద్యం ఇంటింటికీ అందజేస్తుందని అన్నారు. ఏ ఒక్క సమస్య వచ్చినా క్షణాల్లో


బూర్జ : మాట్లాడుతున్న స్పీకర్ సీతారాం

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అన్ని విధాల ముందు ఉంటుందన్నారు. ఇందులో భాగంగా గ్రామంలో రహదారి నిర్మాణాలు, కాలువ పనులు చేపట్టాలని పలువురు స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు. గృహాలకు బిల్లులు చెల్లించడం లేదని లబ్ధిదారులు మొరపెట్టుకున్నారు. స్పందించిన స్పీకర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో అవుట్ సోర్సింగ్ రాష్ట్ర డైరెక్టర్ కె.గోవిందరావు, జెడ్పిటిసి రామారావు, వైస్ ఎంపిపిలు సూర్యారావు, కరణం కృష్ణంనాయుడు, నాగేశ్వరరావు, బొడ్డేపల్లి నాగరాజు, తహశీల్దార్ రమణారావు, ఎంపిడిఒ రవీంద్రబాబు, ఎఒ రాజేశ్వరరావు, ఎపిఒ రాజ్కుమార్, ఎపిఎం బాబూరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

కోటబొమ్మాళి: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి పాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అర్హులందరికీ అందుతున్నాయని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చీపుర్లపాడులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.


కోటబొమ్మాళి : వృద్ధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్

ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ముద్రించిన పోస్టర్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశారని అన్నారు. అనంతరం సమావేశ ప్రాంగానికి వచ్చిన వృద్ధులతో, వికలాంగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు బాడాన మురళి, మండల సచివాలయ కన్వీనర్లు ఇన్ఛార్జి గడ్డవలస నాగభూషణరావు, సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు, ఎంపిటిసి బొడ్డు అప్పన్న, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, మండల యూత్ అధ్యక్షుడు తర్ర కామినాయుడు, మండల గ్రీవెన్సెల్ అధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్, బలగ సూఆర్యరావు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఇంట్లో చోరీ

రణస్థలం రూరల్ : మండల కేంద్రంలోని కానిస్టేబుల్ హరీష్ ఇంట్లో గుర్తు తెలియని దొంగలు బుధవారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. సిఎం పర్యటన బందోబస్తు విధులు నిర్వర్తించేందుకు కానిస్టేబుల్ వెళ్లారు. కుటుంబ సభ్యులు శ్రీకాకుళంలోని బంధువుల ఇంటికి వెళ్లారు. కానిస్టేబుల్ బందోబస్తు నుంచి నేరుగా శ్రీకాకుళం వెళ్లిపోయారు. ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని చూసిన దొంగలు బయట తలుపు, లోపల బీరువా పగలగొట్టి మూడు తులాల బంగారం, వెండి, రూ.30 వేల నగదు చోరీకి పాల్పడ్డాడు. గురువారం ఇంటికి వచ్చి చూడగా తలుపులు తెరిచి ఉండడాన్ని చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. జె.ఆర్.పురం ఎస్ఐ జి.రాజేష్ పరిశీలించారు.

ప్రహరీ కూల్చివేతపై కేసు

జలుమూరు: మండల కేంద్రంలోని సర్వే నంబరు 149లో 115 ఇంటు 115 ఖాళీ స్థలంలో కట్టుకున్న ప్రహరీని జలుమూరులోని మును కోటి ఆనందరావు, దామోదరరావు, గంగాధరరావుతో పాటు మరో 12 మంది వ్యక్తులు కూల్చివేశారని అదే గ్రామానికి చెందిన కోన తారకేశ్వరరావు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు హెచ్సి కె.రాజశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ స్థలాన్ని 2017లో రూ.వంద స్టాంపు పేపర్పై గ్రామ రిజిస్ట్రేషన్ చేయించుకుని చుట్టూ ప్రహరీ నిర్మించినట్లు, ఈ ఖాళీ స్థలంపై కోటబొమ్మాళి సివిల్ కోర్టులో కేసు ఉందని, ఈ నెల 3న మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ధంసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

పొందూరు జడ్జిగా జ్యోత్స్న


జ్యోత్స్న

పొందూరు: పొందూరు జుడిషియల్ ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తిగా జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న గురువారం బాధ్యతలను చేపట్టారు. ఈమె విజయవాడ సివిల్ కోర్టులో న్యాయమూర్తిగా పనిచేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఇన్ఛార్జి సివిల్ జడ్జిగా పనిచేసిన జూనియర్ సివిల్ జడ్జి పి.ఎస్.వి.బి.కృష్ణసాయితేజ ఆమెకు బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా బాధ్యతలను చేపట్టిన జోత్స్నకు బార్ అసోసియేషన్ సభ్యులు కె.రమణమూర్తి, బ్రహ్మజీ, రగుబాబు, అశోక్, కిరణ్కుమార్, రామ్మోహన్, సురేష్, పొందూరు, జి.సిగడాం ఎస్ఐలు లక్ష్మణరావు, రామారావు, ఎస్ఇబి ఎస్ఐ మురళీకృష్ణలు పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు.

అర్హులకు రుణాల మంజూరు

ప్రజాశక్తి - ఆమదాలవలస

పొదుపు నుంచి అప్పు వాడుకొని తిరిగి చెల్లిస్తున్న అలవాటు ఉన్న సంఘాలన్నింటికీ అవసరమైన రుణాలు మంజూరు చేస్తామని స్టేట్ బ్యాంకు చీఫ్ మేనేజర్ డి.ఎ.ఎన్.మూర్తి అన్నారు. మండల మహిళా సమాఖ్యలో అధ్యక్షులు టి.ధనలక్ష్మి అధ్యక్షతన డ్వాక్రా సంఘాల సభ్యలకు గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొదుపు సంఘంలో సభ్యురాలుగా ఉన్న ప్రతి మహిళకూరం మేరకు అప్పు మంజూరు చేస్తామని అన్నారు. సంఘంలో నెలవారి దాచుకున్న పొదుపు మొత్తాల నుంచి సంఘం తీర్మానం ప్రకారం అవసరమైన ప్రతి సభ్యురాలకూ పొదుపు అప్పులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. సంఘాల్లో పంచసూత్రాలు పాటిస్తున్న సభ్యుల వ్యక్తిగత, వ్యాపార


మాట్లాడుతున్న మూర్తి

పెట్టుబడి అవసరాలకు కావాల్సినంత రుణం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం సంఘాల గ్రేడింగ్ కోసం సమాచారాన్నంతటినీ లోకోస్ యాప్లో నమోదు చేసుకునేందుకు అవసరమైన శిక్షణను ఏరియా కోఆర్డినేటర్ పి.రవికుమార్, ఎపిఎం పైడి కూర్మారావు ఇచ్చారు. కార్యక్రమంలో కోశాధికారి రేణుక, క్లస్టర్ కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

జగన్తోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి

ఆమదాలవలస: ఉత్తరాంధ్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని వైసిపి ప్రచార విభాగం జోనల్ ఇన్ఛార్జి చింతాడ రవికుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న వ్యక్తి జగనన్న అని ఆయన ప్రారంభిస్తున్న ప్రాజెక్టులే అందుకు నిదర్శనమని అన్నారు. ఈ నెల 3న విశాఖపట్నం, భోగాపురంలో శంకుస్థాపన చేసిన అంతర్జాతీయ విమానాశ్రయం జిల్లాకు 50 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయడం ప్రజలకు అత్యంత లాభదాయకమని అన్నారు. అలాగే గత నెల 19న జిల్లాలో జగనన్న శంకుస్థాపన చేసిన మూలపాడు పోర్టు, బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్, ఆఫ్షోర్ రిజర్వాయర్, హిరమండలం రిజర్వాయరుకు లిఫ్ట్ ఏర్పాటు చేశారని అన్నారు.

గుణాత్మక బోధన అందించాలి

డిఇఒ తిరుమల చైతన్య

ప్రజాశక్తి- లావేరు

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ విద్యార్థులకు ప్రత్యేక తరగతుల్లో గుణాత్మక విద్యను అందించాలని డిఇఒ తిరుమల చైతన్య అన్నారు. మండలంలోని మురపాక కెజిబివిలో ఏర్పాటు చేసిన ఇంటర్ సప్లిమెంటరీ విద్యార్థినులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు బోధన తరగతులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినులు ఏకాగ్రతతో బాగా చదివి పరీక్షకు సిద్ధమై మంచి మార్కులతో విజయం సాధించాలన్నారు. జిల్లాలోని సారవకోట, బాగాచదివి పరీక్షలకు సిద్ధమై మంచి మార్కులతో విజయం


తరగతులను పరిశీలిస్తున్న డిఇఒ తిరుమల చైతన్య

సాధించాలన్నారు. జిల్లాలోని సారవకోట, జలుమూరు, శ్రీకాకుళం, జి.సిగడాం, కొత్తూరు, ఆమదాలవలస, రణస్థలం, ఎచ్చెర్లకు చెందిన 175 మంది విద్యార్థులు ఎంపిసి గ్రూపులో సప్లమెంటరీ పరీక్షకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. ఈయన వెంట ప్రిన్సిపాల్ సుధారాణి ఉన్నారు.

'లోకోస్' యాప్పై శిక్షణ

ప్రజాశక్తి- జలుమూరు

లోకోస్ యాప్ శిక్షణా తరగతులను విఒఎలు సద్వినియోగం చేసుకోవాలని డిఆర్డిఎ పీడీ విద్యాసాగర్ అన్నారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో విఒఎలు, వెలుగు సిబ్బందికి నాలుగు రోజుల శిక్షణా తరగతులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విఒఎలు తమ మొబైల్ ఫోన్లలో లోకాస్ యాప్ ఇన్స్టాల్ చేసుకుని మహిళా సంఘ సభ్యుల పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ యాప్పై ఇఒఎలకు ఉన్న సందేహాలను ఆయన


పొందూరు : మాట్లాడుతున్న ఎపిఎం శ్యామలరావు

నివృత్తి చేశారు. మహిళా సంఘాల్లో ఇకపై ఎటువంటి తప్పులు జరగకుండా ఉండేందుకే ఈ యాప్ను ప్రవేశపెట్టారన్నారు. ఈ యాప్లో మహిళా సంఘ సభ్యుల పూర్తి సమాచారం నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో ఎంఎంఎస్ అధ్యక్షులు పి.వనజాక్షి, ఎపిఎం శ్రీనివాసరావు, సిసిలు రమణ, నాయుడు, చిట్టెమ్మ, కృష్ణవేణి, రమణమూర్తి, అకౌంటెంట్ సరస్వతి, కంప్యూటర్ ఆపరేటర్ పావని పాల్గొన్నారు.

లావేరు : లోకోస్ యాప్లో స్వయం శక్తి సంఘాలకు సంబంధించిన సమాచారాన్ని అందులో పొందుపరచాలని వెలుగు ఎసి రవి కుమార్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో లోకేష్ యాప్పై సిసిలు, విఎలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎపిఎం మావూరి మాధవీలత, అకౌంటెంట్లు శ్రీదేవి, మోహన్ పాల్గొన్నారు.

పోలాకి: గ్రామాల్లో అర్హత ఉన్న సభ్యులకు తప్పనిసరిగా స్వయం శక్తి సంఘాల్లో చేర్చాలని వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ కొండలరావు సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన లోకోస్ యాప్పై విఒఎలకు, సిసిలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎపిఎం జి.రాజారావు, మండల మహిళా అధ్యక్షులు కె.అరుణకుమారి పాల్గొన్నారు.



జలుమూరు : మాట్లాడుతున్న డిఆర్డిఎ పీడీ విద్యాసాగర్

పొందూరు : మహిళా స్వయం శక్తి సంఘాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందుపర్చేందుకు జాతీయ జీవనోపాధుల మిషన్ ద్వారా ప్రవేశపెట్టిన లోకోస్ యాప్పై సభ్యులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని వైఎస్ఆర్ క్రాంతి పథకం ఎపిఎం గురుగుబెల్లి శ్యామలరావు అన్నారు. పొందూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో లోకోస్ యాప్పై ఇఒలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎలొసి జానకీరావు, రిసోర్స్ పర్సన్లు త్రినాథమ్మ, జ్యోతి, స్వాతి, యశోద, జయలక్ష్మిలు పాల్గొన్నారు.

నీటిఎద్దడి నివారణకు చర్యలు

మెళియాపుట్టి : గ్రామాల్లో నీటిఎద్దడి నివారణకు కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ పి.చంద్రకుమారి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఇంటి పన్నులు వసూళ్ల శతశాతం పూర్తి చేయాలన్నారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం తనిఖీ


తనిఖీ చేస్తున్న బాలామణి

సరుబుజ్జిలి : అంగన్వాడీ కార్యకర్తలు విధులను సక్రమంగా నిర్వహించాలని ఐసిడిఎస్ పిఒ కె.బాలా మణి అన్నారు. సరుబుజ్జిలి అంగన్వాడీ కేంద్రాన్ని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ఎటువంటి వివాదాలకు తావివ్వొద్దని కార్యకర్తకు సూచించారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లల బరువులను తూనిక వేయించి రికార్డులతో సరిపోల్చారు. రికార్డుల ను పరిశీలించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పైడి లక్ష్మి పాల్గొన్నారు.

పలువురికి పరామర్శ

కవిటి: అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృత చెందిన శివాజీ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బెందాళం అశోక్, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ గురువారం పరామర్శించారు. శివాజీ చిత్రపటం వద్ద నివాళ్లర్పించి శివాజీ భార్య గుణవతిని ఓదార్చారు. ఇటువంటి పరిస్థితుల్లో ధైర్యంగా ఉండాలని, తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పూడి నేతాజీ, కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని దమ్మల వీధికి చెందిన మైలపల్లి రామారావు, గాలి గణేష్లు ఇటీవల వివిధ రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీ మృతుల కుటుంబాలను గురువారం పరామర్శించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈమెతో పాటు టిడిపి నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, మాజీ కౌన్సిలర్ కేశవ రాంబాబు, డివిజన్ ఇన్ఛార్జి మైలపల్లి రాజు, మణికంత, ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి మాడుగుల చంద్ర శేఖర్ (బుజ్జి) తదితరులు ఉన్నారు.

'పీరుకట్ల' సేవలు టిడిపికి అవసరం


మాట్లాడుతున్న రవికుమార్

జిల్లా అధ్యక్షులు రవికుమార్

బూర్జ: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్ సేవలు తెలుగుదేశం పార్టీకి అవసరమని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. మండలంలోని టి.ఆర్.రాజుపేటలలోని విశ్వప్రసాద్ స్వగృహంలో గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. పీరుకట్ల కుటుంబానికి 70 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన కుటుంబమని అన్నారు. స్థానిక సంస్థలతో పాటు ఎన్నో పదవులను అలంకరించారని అన్నారు. పాలకొండ, బూర్జ మండలాలకు తమ అమూల్యమైన సేవలను అందించిన ఘనత పీరుకట్ల కుటుంబానికి చెందుతుందని అన్నారు. విశ్వ ప్రసాద్, ప్రభాకరరావుల సాధారణంగా టిడిపిలోకి ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు.

కార్యకర్తల అభిప్రాయం తీసుకుంటా

వ్యక్తిగత కారణాలతో కాంగ్రెస్ పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేశామని విశ్వప్రసాద్ తెలిపారు. టిడిపి, బిజెపి మరికొన్ని పార్టీలు తమ పార్టీలోకి ఆహ్వానించాయన్నారు. కార్యకర్తలు, అభిమానుల అభిప్రాయం తీసుకుని ఏ పార్టీలోకి వెళ్లాలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు సీతారాం బాబునాయుడు రాంజీ, మామిడి వెంకటప్పల నాయుడు, గేదెల ప్రసాద్ పాల్గొన్నారు.

అదనపు లోడ్ విద్యుత్ ఛార్జీల వసూలు సరికాదు

ప్రజాశక్తి- పలాస

ఎపిఇపిడిసిఎల్ విధించిన స్లాబ్ సిస్టమ్ ద్వారా విద్యుత్ వినియోగదారుల నుంచి నియమ నిబంధనలకు లోబడి ప్రతినెలా విద్యుత్ బిల్లులు వసూలు చేయడం సరికాదని మాజీ మంత్రి గౌతు శివాజీ అన్నారు. పలాస విద్యుత్ కార్యాలయం వద్ద టిడిపి నాయకులతో గురువారం పెంచిన విద్యుత్ అదనపు ఛార్జీలపై నిరసన తెలిపారు. అనంతరం విద్యుత్శాఖ ఎఇని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పలుమార్లు అదనంగా పెంచిన విద్యుత్ ఛార్జీలను చెల్లించలేక ఆర్థిక పరమైన ఇబ్బందులకు వినియోగదారులు గురవుతున్నారని అన్నారు. అదనపు లోడ్ ఛార్జీలతో డిమాండ్ నోటీసులు ఇవ్వడంతో వినియోగదారుల్లో అయోమయం నెలకొందని అన్నారు. ఈ విధానంతో ప్రజలపై మరింత ఆర్థిక భారం పడి ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. దీనికి సంబంధించి మీకు ఉన్నతాధికారుల నుంచి ఏమైనా లిఖితపూర్వక ఆదేశాలు ఉన్నట్లయితే సదరు కాపీని మాకు అందజేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రభుత్వం పునరాలోచన చేసేలా ఉన్నత అధికారులకు నివేదించి ప్రజలపై అదనపు భారాన్ని తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, బిసి ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పి.విఠల్రావు, గురిటి సూర్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి నవీన్, గాలి కృష్ణ, శ్రీనివాసరావు, రవిశంకర్, శశిభూషణ్, యావ్వారి మోహనరావు, జోగ మల్లి, సురేష్, ఆత్మారావు, కృష్ణ, సత్యం పాల్గొన్నారు.


విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న గౌతు శివాజీ

బాలుని వైద్యానికి ఆర్థికసాయం

టెక్కలి రూరల్: మండలంలో నౌపడ రైల్వే స్టేషన్ సమీపంలో నివాసం ఉంటున్న దువ్వాడ తులసిరామ్, నీలిమ దంపతులకు నాలుగు నెలల కుమారుడు పునీత్ రాజ్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న అభయ సేవ సంఘం రూ.30 వేలు ఆర్థికసాయం గురువారం అందజేశామని అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తెలిపారు. తండ్రి హాస్టల్లో అవుట్ సోర్సింగ్ కుక్గా టెక్కలిలో పనిచేస్తున్నాడు. చాలీచాలని జీతంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇంతలో ఈ కుటుంబానికి గుండెలు పగిలేల పెద్ద సమస్యే వచ్చింది. నాలుగు నెలల కుమారునికి గుండె, ఊపిరితిత్తులలో సమస్య వచ్చింది. ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించారు. ఈ చికిత్సకు


ఆర్థికసాయం అందజేస్తున్న శ్రీనివాసరావు

ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో కుమారుని కాపాడుకోవాలని దిక్కుతోచని స్థితిలో పలువురి దాతల సహాయం కోసం సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం చూచి స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అభయం యువజన సేవా సంఘం కార్యదర్శి లాడి కామేశ్వరరావు, డాక్టర్ అన్నేపు వినోద్, ఎన్.సింహాచలం, అద్దాల వీరభద్రాచారి పాల్గొన్నారు.

ఆర్టిసి విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఆర్టిసిలో సుదీర్ఘకాలం పాటు సేవలందించిన డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర ఉద్యోగులు ఉద్యోగ విరమణ తర్వాత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వంలో విలీనమైన తరువాత ఉద్యోగులకు మేలు జరుగుతుందని చెప్పి తదనంతర కాలంలో సమస్యలు పట్టించుకోవడం లేదని ఆర్టిసి విశ్రాంత ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి.వి.కె.రాయ్ ఆవేదన వ్యక్తం చేశారు. అసోసియేషన్ రీజనల్ నాయకులు బొత్స గౌరు అధ్యక్షతన విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆర్టిసి విశ్రాంత ఉద్యోగుల సమావేశం గరువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టిసిలో పనిచేసిన విశ్రాంత ఉద్యోగులకు సూపర్ లగ్జరీ బస్ ప్రయాణానికి అనుమతించాలని కోరారు. ఉద్యోగులు మృతి చెందితే వారి దహన సంస్కారాలకు రూ.25 వేలు


మాట్లాడుతున్న రాయ్

చెల్లించేందుకు ప్రభుత్వం ఇటీవల అంగీకరించిందని, విశ్రాంత ఉద్యోగులకూ వర్తింపజేయాలని కోరారు. హైయ్యర్ పెన్షన్, మినిమం పెన్షన్, సిఎల్ గ్రాడ్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.అప్పారావు, ఎస్.ఎస్.ఆర్.శర్మ, విజయనగరం జిల్లా కార్యదర్శి బైరిసింగి శ్రీరాములు, జిల్లా అధ్యక్షులు ఆర్.ప్రసాదరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు ఎం.పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి వితరణ

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని నెలవంకలో అసిరి పోలమ్మ అమ్మవారి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో జనసేన నాయకుడు లోళ్ల రాజేష్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానానికి తన వంతుగా 25 బస్తాలకు సరిపడే నగదు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, జన సైనికులు పాల్గొన్నారు.


నగదు అందిస్తున్న రాజేష్